# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
25-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 305
పేజీలు : 8


Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa




## ప్రధాని మోడీతో ఒమర్ అబ్దుల్లా భేటీ..

### జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాపై చర్చ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :** ప్రధాని మోడీతో జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్‌పై రాష్ట్ర కేబినెట్ చేసిన తీర్మానాన్ని ప్రధాని మోడీకి ఒమర్ అందజేశారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీ వచ్చిన ఒమర్ అబ్దుల్లా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి రాష్ట్ర హోదా తీర్మానాన్ని అందజేశారు. ఇదిలా ఉంటే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. బుధవారం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి మిగతా 2లో...



## కాంగ్రెస్ తొలి జాబితా విడుదల..

### సకోలీ నుంచి నానా పటోలే పోటీ

**ముంబై, అక్టోబర్ 24 :** మహారాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. 48 నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే సకోలీ నుంచి, సునీల్ దేశ్‌ముఖ్ అమరావతి నుంచి, కునాల్ రోహిదాస్ పాటిల్ ధూలే రూరల్ నుంచి, జ్యోతి ఏకనాథ్ గైక్వాడ్ ధారావి నుంచి, పృథ్వీరాజ్ చవాన్ కరాడ్ సౌత్ నుంచి, బంటీ షెల్కే నాగ్‌పూర్ సెంట్రల్ నుంచి, అస్లాం ఆర్ షేక్ మలాడ్ మిగతా 2లో...





# మీ వాడినై మీ సమస్యలు పరిష్కరిస్తా..

- ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు
- ఒకట్రెండ్రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం
- బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం
- ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.. ఆందోళన అక్కర్లేదు
- ఆ జేఏసీ మాటలు ఉద్యోగులు నమ్మొద్దు...
- ఉద్యోగ జేఏసీ నేతలకు సీఎం భరోసా
- ఉద్యోగ సంఘాల జెఏసితో సీఎం భేటీ
- పలు అంశాలపై ప్రతినిధులతో సీఎం చర్చ

వివరాలు 2లో..

## మా సమస్యలను క్షుణ్ణంగా విన్నారు

- పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారు
- డిఏ పై నేడు ప్రకటన చేస్తామన్నారు
- బదిలీలు, ప్రమోషన్లపైన సానుకూల స్పందన
- ప్రభుత్వంపై మాకు నమ్మకం ఉంది
- ముఖ్యమంత్రితో భేటీ అనంతరం ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు

# కేసీఆర్ మాదిరే మనం చేస్తే ఎలా?



- రాహుల్ ఏం చెప్పారు.. మనం ఏం చేస్తున్నం
- కాంగ్రెస్‌ను బ్లాక్ మెయిల్ చేసి ఫిరాయింపులు
- ఫిరాయింపుల ముఠా నాయకుడు పోచారం
- నా అనుచరుడు గంగారెడ్డి ఫస్ట్ నుంచి కాంగ్రెస్సే
- అతణ్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చేయాలనుకున్నా
- ఎమ్మెల్యే సంజయ్ అండతోనే ఈ హత్య జరిగింది
- నిందితుడు సంతోష్ కాంగ్రెస్ వ్యతిరేకి
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కున్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే మిగతా 2లో...

# జైలుకెళ్లడానికైనా సిద్ధమే



- రైతులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ మిగతా 2లో...



## కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ సుందరీకరణ

- మూసీ బాధితులకు మద్దతుగా నేడు బీజేపీ ధర్నా
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని మిగతా 2లో...

# సింగరేణి కార్మికులకు దీపావళి బొనాంజ



- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- రేపు మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు 24 (మనం ప్రతినిధి) :** దీపావళి బోనస్‌గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్(ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్‌ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాంను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన మిగతా 2లో...

## కాళేశ్వరం ఆలోచన కేసీఆర్‌దే!

- సీఎం సమీక్షకు పిలిచే వరకు మాకేం తెలియదు
- లొకేషన్ ఆధారంగా డీపీఆర్‌లో మార్పులు
- కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- నిరాధార వ్యాఖ్యలు చేయొద్దన్న కమిషన్
- డీపీఆర్ తయారీపైనే ప్రశ్నల వర్షం

వివరాలు 2లో..

# ప్రతి పౌరునికి అభివృద్ధి ఫలాలు దక్కాలి

- అభివృద్ధి సంక్షేమంతో రాష్ట్ర దశ దిశ మారుతుంది
- జిల్లాలోమహిళా సంఘాల పురోగతిపై ప్రశంసలు
- ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు
- పేట జిల్లా పర్యటనలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**సూర్యాపేట,అక్టోబర్ 24 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పౌరునికి సంక్షేమం పథకాలు అభివృద్ధి ఫలాలు అందాలని గవర్నర్ విష్ణు దేవ్ వర్మ అన్నారు గురువారం జిల్లా పర్యటనలో భాగంగా సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనసముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు జిల్లాకు విచ్చేసిన గవర్నర్‌కు ముందుగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. అలాగే గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం పోలీసుల మిగతా 3లో...

# స్వప్నం సాకారమైన వేళ

## మెదక్ మెడికల్ కళాశాలను ప్రారంభించిన మంత్రి

- త్వరలో నర్సింగ్ కళాశాల మంజూరు
- హామీ ఇచ్చిన మంత్రి దామోదర
- నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



- వైద్య విద్యార్థులకు మంత్రి సురేఖ సూచన
- మెదక్ జిల్లా ప్రజల హర్షం

3

# సింగరేణి కార్మికులకు దీపావళి బొనాంజ

మొదటి పేజీతరువాయి...



దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40వేల మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

## దీపావళి బోనస్‌తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ. 93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1,250 కోట్లను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జైలుకెళ్లడానికైనా సిద్ధమే

మొదటి పేజీతరువాయి...

కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. అదే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు.

ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# మీ వాడినై మీ సమస్యలు పరిష్కరిస్తా..

మొదటి పేజీతరువాయి...


తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఏ ప్రభుత్వ ఉద్యోగికి కూడా అన్యాయం జరగకుండా, ప్రభుత్వం తరఫున తాము అన్ని విధాల అండదండగా ఉంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదులోని బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు బృందంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, సబ్ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా కేశవరావు ఉంటారన్నారు. దీపావళి పండుగ తర్వాత అన్ని శాఖల వారీగా సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందడుగు వేస్తుందని, డీఏల విషయంలో నేటి సాయంత్రంలోగా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఎం చెప్పగా, ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మరోవైపు అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని, అందుకు ఉద్యోగుల సహాయ సహకారాలు అవసరమన్నారు. అలాగే ఉద్యోగుల సమస్యలైన హెల్త్ కార్డులు, పీఆర్సీ, సీపీఎస్ విధానంపై త్వరలోనే సబ్ కమిటీ సమావేశమై తుది నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా ఉద్యోగులు గమనించి, ప్రభుత్వానికి సహకరించాలని, సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల సమస్యలను



ఒకొక్కటిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎంతో సమావేశమైన ఉద్యోగ సంఘాలు.. సీఎం స్పందించిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, దీపావళి పండుగ తర్వాత సబ్ కమిటీతో తమ సమావేశమై ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చిస్తామన్నారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే సమర్పించిన నివేదికపై కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని సీఎం భరోసానిచ్చారు. అంతేకాకుండా ఇటీవల ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాక, పలు ఉద్యోగాల భర్తీ కూడ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని, తాను ఉద్యోగుల పక్షపాతిగా ఉంటూ త్వరలోనే అన్నీ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఉద్యోగ సంఘాల నేతలకు సీఎం భరోసానిచ్చారు. త్వరలో మరోసారి జేఏసీతో భేటీ అవుతానని చెప్పారన్నారు. 'నేను మీ కుటుంబ సభ్యుడినని, మీ అన్నలాంటి వాడిని, మీ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది, ఆందోళన అక్కర్లేదు' అని భరోసా ఇచ్చారని ఉద్యోగులు తెలిపారు. ఉద్యోగులు, ఉద్యోగసంఘాలపై తమ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు తీసుకోబోమని చెప్పారన్నారు. ఉద్యోగుల సమస్యలపై సీఎం స్పష్టమైన హామీ ఇచ్చినందున మధ్యవర్తులను, వేరే జేఏసీ పేరుతో మాట్లాడుతున్నవారి మాటలను ఉద్యోగులు నమ్మవద్దని కోరారు. వేరే శాఖల్లోకి వెళ్లిన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకుంటామని సైతం సీఎం చెప్పారన్నారు. ఈ సమావేశం 3 గంటల పాటు సాగగా, ప్రతి సమస్యను సీఎం రేవంత్ తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలపై కూడా సీఎం సమీక్షించారు. జెఏసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.

## మా సమస్యలను క్షుణ్ణంగా విన్నారు

టీజీవో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జేఏసీ నేతలు.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని, బదిలీలు, సర్వీసు అంశాలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు అన్నారు. తమ సమస్యలను సీఎం క్షుణ్ణంగా విన్నారని ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ఆర్థిక సంబంధమైన సమస్యలను ఆర్థిక శాఖ మంత్రితో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని చెప్పారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా డీఏ విషయంలో ఆర్థిక మంత్రితో చర్చించి నేడు సాయంత్రం వరకు ప్రకటన చేస్తామన్నారని తెలిపారు. ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్ల విషయంలోనూ సానుకూలంగా స్పందించారన్నారు.



# బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్‌లు ఇందుకు సంబంధించిన చెక్ ను అందజేసారు. దీనికి స్పందిస్తూ..వారికి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరం ఆలోచన కేసీఆర్‌దే !

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్‌పై గురువారం ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ప్రశ్నించింది. నిజాలు మాత్రమే చెప్పాలని, డాక్యుమెంట్లను ఆధారంగా చూపాలని హెచ్చరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది. కమిషన్ ముందు నిరాధార వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్ తయారీ నిర్ణయం ఎవరు ఎప్పుడు తీసుకున్నారని అడగగా.. 2016లో అప్పటి ముఖ్యమంత్రి రివ్యూ ఏర్పాటు చేశారని, ఆయన ఆధ్వర్యంలో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం ఆలోచన గత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని చెప్పారు. ఆయన రివ్యూకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘం ఆమోదం తర్వాత మార్పులు జరిగాయా..? అని ప్రశ్నించగా.? సైట్ కండిషన్ ఆధారంగా మార్పులు జరిగాయని వివరించారు. ఎవరు మోడిఫికేషన్ చేశారన్న కమిషన్ ప్రశ్నకు.. హై పవర్ కమిటీ ఆదేశాల మేరకు చేశామని చెప్పారు. మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది.

# ప్రధాని మోడీతో ఒమర్ అబ్దుల్లా భేటీ..

మొదటి పేజీతరువాయి...

ఒమర్ అబ్దుల్లా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా కేబినెట్ తీర్మానించిన తీర్మాన పత్రాన్ని అమిత్ షాకు అందించారు. ఇటీవలే జమ్మూకాశ్మీర్కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ కూడా ఆమోదించారు. ఒమర్ అబ్దుల్లా అందించిన తీర్మాన పత్రంపై అమిత్ షా సానుకూల సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇరువురి భేటీలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తామని.. అలాగే రాష్ట్ర హోదాను కూడా పునరుద్ధరిస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్లు భేటీ అనంతరం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణలు అక్కర్లేదని, సుపరిపాలన, జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి కేంద్రంతో నిర్మాణాత్మక సంబంధాల కోసం కృషి చేస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



# కేసీఆర్ మాదిరే మనం చేస్తే ఎలా?

మొదటి పేజీతరువాయి...

ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో' అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఎటిఎంలా మూసీ సుందరీకరణ

మొదటి పేజీతరువాయి...


విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ్గర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు.

ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

# తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

## శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్‌ల్యాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయింది. రైన్‌ల్యాండ్ మంత్రి డానియెల్ బృందం, చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కలిసి పెట్టుబడులపై మంత్రితో చర్చించారు. ఫార్మా ఉత్పత్తులు, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు కావడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని ఈ సందర్భంగా జర్మనీ బృందానికి శ్రీధర్ బాబు తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక పరిశోధనలను ప్రోత్సహించే విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించామన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణ ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే బయో ఆసియా 2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు.. ప్రతినిధుల బృందాన్ని కోరారు. రైన్‌ల్యాండ్, తెలంగాణ రాష్ట్రాలు ఇకపై పరస్పర సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్‌ల్యాండ్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని మంత్రి డానియెల్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది.



# శాసనసభను సందర్శించిన జర్మనీ పార్లమెంట్ సభ్యుల బృందం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** జర్మనీ దేశంలోని రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ సభ్యుల బృందం గురువారం తెలంగాణ శాసనసభను సందర్శించారు. తెలంగాణ శాసనసభకు విచ్చేసిన రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ స్పీకర్ హెన్డ్రిక్ హేరింగ్ నాయకత్వంలోని ఎనిమిది మంది సభ్యుల బృందానికి తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. జర్మనీ బృంద సభ్యులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. అనంతరం స్పీకర్ ఛాంబర్లో సమావేశమైన తెలంగాణ- జర్మనీ సభ్యుల బృందం వివిధ రంగాలలో సహకారంపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యధిక ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో అత్యాధునిక, సాంకేతిక టెక్నాలజీ ద్వారా అభివృద్ధిని సాధిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి అన్ని దేశాలు ఆసక్తిని చూపిస్తున్నాయని, జర్మనీ దేశానికి కూడా అన్ని సహకారాలు అందిస్తామని తెలియజేశారు. తెలంగాణ అసెంబ్లీ, మండలి భవనాలు చారిత్రక కట్టడాలని, నిజాం హయంలో నిర్మించిన పాత అసెంబ్లీ భవనాన్ని ఆధునికీకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతం సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నతమైనవని, తెలంగాణ రాష్ట్రం శాసనసభ, శాసనమండలి ఉన్నాయని, శాసనసభలో 119 మంది సభ్యులు, శాసనమండలి లో 40 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. తెలంగాణ శాసనసభలో చర్చలు అర్థవంతంగా జరుపుతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ తొలి జాబితా విడుదల..

మొదటి పేజీతరువాయి...

వెస్ట్ నుంచి పోటీ చేయనున్నారు. మహారాష్ట్రలో ఇండియా కూటమిలోని మూడు పార్టీల్లోని ఒక్కొక్క పార్టీ 85 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నాయి. బుధవారం శివసేన(యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే 65 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించారు. ఇక గురువారం కాంగ్రెస్ 48 మందితో కూడిన లిస్టును విడుదల చేసింది. ఇక శరద్ పవార్ పార్టీకి చెందిన అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలు ఉన్నాయి. నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి.

# వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలకం

- నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- దౌల్తాబాద్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**సంగారెడ్డి, అక్టోబర్ 24 (మనం న్యూస్ ప్రతినిధి):** ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు అని అత్యవసర వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కీలకమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. గురువారం నాడు దౌల్తాబాద్ కోటి యాభై లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. నర్సాపూర్ దౌల్తాబాద్ ప్రాంతాల్లో నర్సాపూర్ సంగారెడ్డి వైపు దారుచు ప్రమాదాలు జరగడం వలన ప్రజలకు అత్యవసర వైద్యం అందించడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహన్నారు నరసాపూర్ సంగారెడ్డి రోడ్లో గతంలో అనేక ప్రమాదాలు జరగగా అటువంటి సంఘటనలకు సత్వరమే వైద్యం అందించడానికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా వైద్యం ఆరోగ్యం సేవలు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో ఏ లోటు రాకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు అంటూ ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఆరోగ్యమే మాత్రమే కాదు ఆరోగ్యం విద్య పర్యావరణం సామాజిక ఆరోగ్యం వంటి అంశాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ఆరోగ్యం కాపాడుతామని ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. దౌల్తాబాద్ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం సేవలు అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, ఆర్డీవో రాజు, తాహసీల్దార్ వరిన షేక్, డాక్టర్ దివ్య జ్యోతి, ప్రజా ప్రతినిధులు మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్

- మలేషియా పర్యటనలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** భవిష్యత్తులో తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మలేసియా పర్యటనలో ఉన్న మంత్రి.. రెండో రోజు పలు సంస్థలను సందర్శించారు. ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార ఆధారిత క్రూడ్ ఫామా యిల్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్ గాడ్గన్‌ను సందర్శించారు. నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో ఉన్న విత్తన కేంద్రాన్ని పరిశీలిం చారు. అనంతరం ఆ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. సొంతంగా సీడ్ గాడ్గన్ ఏర్పాటుకు ఎఫ్‌జీవీ కంపెనీ సహకరించాలని కోరారు. అందుకు రాష్ట్ర భాగస్వామ్యంతో పని చేయ దానికి సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎఫ్‌జీవీ కంపెనీ రిఫైనరీ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. కంపెనీ తీసుకునే జాగ్రత్తలు, వివిధ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ గురించి మంత్రి తుమ్మలతోపాటు అధ్యయన బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

## రెడ్ బుక్ ఓపెన్ చేస్తాం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** బీఆర్ఎస్ హయంలో అధికార దుర్వినియోగం చేసిన వారిపై త్వరలోనే రెడ్ బుక్ ఓపెన్ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అక్టోబర్ 24న గాంధీ భవన్లో ఆయన మాట్లాడారు.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులను నిలువున మోసం చేశారని కేవలం ఎలక్షన్లు వచ్చినప్పుడే శాంపిల్గా దళితబంధు, రైతుబంధు ఇచ్చి ఓట్లు దండుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు.

# స్వప్నం సాకారమైన వేళ

**మెదక్, అక్టోబర్ 24, (మనం న్యూస్ ప్రతినిధి):** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సమయం రానే వచ్చింది. మెదక్‌లో గురువారం ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభోత్సవంతో మెదక్ ప్రజల చిరకాల స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు సంయుక్తంగా ఎంబీబీఎస్ నూతన తరగతులను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులను కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే రోహిత్‌లు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం మంత్రులు రిబ్బన్ కట్ చేసి తరగతులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దామోదర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ఎంపీ రఘునందన్ రావు , ఎమ్మెల్యే రోహిత్ లు కృషి చేశారన్నారు. 90 శాతం గ్రామీణ ప్రజలకు జంట నగరాలకు వెళ్లకుండా జిల్లా స్థాయిలో నాణ్యమైన వైద్యం అందాలనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెదక్లో నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాలకు అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. వైద్య కళాశాల పక్కాభవనానికి త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. సామాన్యులకు ఆరోగ్యపరంగా ఇబ్బందులు కలగవద్దని, కొత్త కొత్త ఆలోచనలతో నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మెడిసిన్ విద్యార్థులకు సూచించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మెడిసిన్ విద్యార్థులు నిత్యం కొత్త విషయాలను తెలుసుకుంటూ టెక్నాలజీని ఉపయోగిస్తూ నాణ్యమైన సేవలు అందించే దిశగా కష్టపడి పనిచేయాలని వారికి సూచించారు. తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను నిజం చేస్తూ మంచి డాక్టర్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లా పేరుకు మాత్రమే పాత జిల్లా అని, అభివృద్ధి చెందాల్సింది ఎంతో ఉందన్నారు. పేద ప్రజలకు విద్య వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేసినట్లు వెల్లడించారు. అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలకు సొంత భవనాలు ఉన్నాయని మెదక్లో ఇప్పటివరకు భవన నిర్మాణం ప్రారంభం కాలేదని ఆ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదరను కోరగా ఇందుకు మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజల చిరకాల కోరికను తీర్చడానికి సహకరించిన సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మొదటి జిల్లా ప్రజలకు నేడు చారిత్రాత్మక దినం అని విద్య, వైద్యంలో మెదక్ వెనకబడి ఉందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. రాజకీయాలకతీతంగా మెదక్ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తానన్నారు. అనంతరం మంత్రి నూతన విద్యార్థులకు మెడికల్ డ్రెస్ కోడ్ ను పంపిణీ చేశారు. మెదక్ వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభం పట్ల మెదక్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.శ్రీరామ్, డిసిహెచ్ డా. శివ దయాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. రవీందర్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఆర్డిఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి




- టీఎన్జీవో సంఘం నాయకుల విజ్ఞప్తి

**సిద్దిపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని టీ.ఎన్.జి. ఓ సంఘం నాయకులు కోరారు. గురువారం రోజున టీఎన్జీవోస్ కేంద్ర సంఘం హైదరాబాద్ నాంపల్లిలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమరం జగదీశ్వర్ కు, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని సిద్దిపేట జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి వినతి పత్రం సమర్పించారు. దీనికి రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంలో అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీకెళ్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్లో మెదక్ ,సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లలో గాని మిగతా విషయాలలో గాని నష్టపోయారని 317 మీద ఉపసంఘం లో సభ్యులైన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు కూడా వినతి పత్రం సమర్పించడం జరిగిందని దీనికి మంత్రి సానుకూలంగా స్పందించడంతో టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. దీనిద్వారా నిరుద్యోగులకు కూడా మంచి అవకాశం ఉంటుందని హైదరాబాద్ అతి సమీపంలో ఉన్న సిద్దిపేట జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడం ఏరకంగా సహేతుకం కాదని అలాగే మల్టిజోన్లో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఉద్యోగులు వెళాల్సి రావడం జరిగిందని చార్మినార్ జోన్‌లో కలపడం ద్వారా ఉద్యోగులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ కలుగుతుందని దీని మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కూడా కోరడం జరిగిందన్నారు. 317 జీవో పై ఏర్పడిన ఉప సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించడం జరిగిందని, ఆ నివేదిక ఆధారంగా తిరిగి రాష్ట్రపతి అనుమతి కోసం పంపించడం జరుగుతుందని అందులో భాగంగా సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్లో కలపాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల సత్యనారాయణ, అజీమ్, సాయి, సాయి రమేష్ లో పాల్గొన్నారు.

## విద్యార్థులలో విద్యాసామర్థ్యాలు పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24 (మనంప్రతినిధి) :** విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100 శాతం కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు తగు ప్రణాళికలు రచించుకుని వాటిని సమర్థవంతంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గురువారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టామని దీనికోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు విడుదల చేశామని, వీటిని పాఠశాల పరిశుభ్రత కొరకు అలాగే దానికి సంబంధించిన సామాన్లు కొనుగోలుకు మాత్రమే వినియోగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ పనులను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్వం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశాలల్లో ఔషధ మొక్కలు అలాగే అవసరమైనటువంటి ఇతర మొక్కలను ఏర్పాటు చేయటానికి ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్వరలో పాఠశాల వ్యవసాయం అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని దానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఇంటి వద్ద రాత పనిని ప్రోత్సహించిన కొరకు వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని ఈ నోటు పుస్తకాలు ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశం మీద జిల్లా రిసోర్స్ గ్రూప్ పని చేసిందని వాటిని సమర్థవంతంగా వినియోగింప చేయటం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఆయా తరగతికి సంబంధించిన మౌలిక భాష మరియు మిడత సామర్థ్యాలను అభివృద్ధి చేసి జిల్లాలో మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధించాలని అందుకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు జిల్లా నుండి అప్పనసరిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, ప్రభుత్వ పరిష్కల సహాయ కమిషనర్ మాధవరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామ స్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగదారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితో పాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు.

# ప్రతి పౌరునికి అభివృద్ధి ఫలాలు దక్కాలి

మొదటి పేజీతరువాయి...

గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖు లతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన లో గుర్తించానని చెప్పుకొచ్చారు అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని, ప్రత్యేకించి ఐటీ, సాఫ్ట్‌వేర్, ఫార్మా, సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని, 28 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని భుజించాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్‌ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్‌గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్ర పరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.




అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతో పాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం, నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్‌తో పంచు కున్నారు. పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు, కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి, కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా, డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య, కవి పెద్దిరెడ్డి గణేష్, థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి.వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు, కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. జిల్లా యంత్రాంగం తరపున గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

మనం

Follow : @Manamnews

కరీంనగర్

## హాస్టళ్ళ నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (మనం న్యూస్) : హాస్టళ్ల నిర్వహణలో అధికారులు,సూపరింటెండెంట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. గురువారం కరీంనగర్లోని బాలసదనం, సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతిగృహాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగితెలుసుకున్నారు. హాస్టల్లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని అన్నారు. ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతిగృహాల సూపరింటెండెంట్లు, వారెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహాలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాతభవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నుండి తిరుపతికి అదనపు రైళ్లు నడపాలి



వీణవంక, అక్టోబర్ 24 (మనం న్యూస్): కరీంనగర్ నుండి తిరుపతికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు రైళ్లు నడపాలని మండలం లోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జున్నూ తుల మధుకర్ రెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలం నుండి కరీంన గర్ నుండి తిరుపతికి వెళ్లే భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిందని ప్రస్తుతం వారానికి రెండు రోజులు మాత్రమే తిరుపతికి ఈ మా ర్గంలో రైళ్లు నడుస్తున్నాయని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేం ద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ చొరవ చూపి కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడి అదనపు రైళ్లు మంజూరు చేయించి శ్రీ వారి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## గీతా కార్మికులకు 'రక్షణ కవచం' కిట్లు పంపిణీ

• గీతన్నలకు రక్షణ... ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



తిమ్మాపూర్, అక్టోబర్ 24 (మనం న్యూస్):గీత కార్మికుల సంక్షేమం,పరిరక్షణ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో నియోజకవర్గం పరిధిలోని వివిధ మండ లాలకు చెందిన దాదాపు 250 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి మాట్లాడుతూ..కల్లు గీత పని ప్రమాదకమైన వృత్తి అన్నారు, తాటి చెట్లు ఎక్కి దిగేటప్పుడు ప్రమాదవ శాత్తు జారిపడిన సంఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఇట్టి ప్రమాదాల్లో కొందరు గాయపడగా, మరి కొందరు మృత్యువాత పడ్డారన్నారు. కావున ఇలాంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి కాటమయ్య రక్షణ కవచాలను తయారు చేయించిందన్నారు. ఇక నుంచి ఏ ఒక్క గీత కార్మి కుడు చెట్టు పై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కాట మయ్య రక్షణ కవచంపేరిట 6 పరికరాలున్న కిట్ను అందిస్తున్నామన్నారు. ప్రతి గీత కార్మికునికి రక్షణ కిట్లను అందజేయడం జరుగుతుందన్నారు. నియోజ కవర్గంలో 1600 మంది గీత కార్మికులుండగా, తొలి దశలో 250 మందికి రక్షణ కవచాలు అందించామని, రెండో విడతలో మిగితా వారికి అందించేందుకు ప్రయ త్నిస్తామన్నారు. అనంతరం బీసీ సంక్షేమశాఖ జిల్లా అభివృద్ధి అధికారి అనిల్ ఎం.ప్రకాశ్ మాట్లాడుతూ.. వచ్చే నవంబర్ మాసాంతంలోగా కల్లు గీత కార్మికులం దరికీ రక్షణ కవచాలు పంపిణీ చేస్తామన్నారు. రక్షణ కవచాల పంపిణీలో మానకొండూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి పి.శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ సాయిబాబా, బీసీ సంక్షే మశాఖ,ఏపీసీడబ్ల్యూ టి.సంపూర్ణ, నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పడాల శంకరయ్య, గోపు మల్లారెడ్డి, గోపగోని బస్వాగౌడ్, నోముల అనిల్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

• మాజీ ఎంపిటిసి లక్కిరెడ్డి నరసింహారెడ్డి

మహా ముత్తారం,అక్టోబర్ 24 (మనం న్యూస్) ః రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని రేగులగూడెం మాజీ ఎంపిటిసి లక్కిరెడ్డి నరసింహారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు రూ. 2500 చెల్లింపు, పెన్షన్ల పెంపు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేక చేతులెత్తి వేసిందని అన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడానికి అలవి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోతే ప్రజాగ్రహం తప్పదని ఆయన అన్నారు.

# పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నా

• ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



జమ్మికుంట,అక్టోబర్ 24 (మనంన్యూస్):పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు అన్నారు.గురువారం ఇల్లందకుంట, హుజురాబాద్, జమ్మికుంటలో పర్యటించారు.ఈ సందర్భంగా జమ్మికుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూనియోజకవర్గంలోని పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 1,82,000 మంది ప్రవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, పదిలక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీలు ఉండి పోరాటం చేస్తారని ప్రైవేటు ఉద్యోగుల , నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తనలాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు తో పాటు, జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత సుదాకర్ రావు, ట్రస్మా నాయకులు సంపత్ రావు, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, వకులాభరణం వెంకటేశ్వర్లు, కోమల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కోటేశ్వర్, మాడిశెట్టి ప్రసాద్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల బాధ్యతలు కీలకం



• జమ్మికుంట పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం

• సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి

జమ్మికుంట, అక్టోబర్ 24 (మనం న్యూస్ ):పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరాన్ని పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఈ రక్తదానం సందర్భంగా సిఐ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని వారందరికీ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాంతిభద్రతల కోసం ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో అసువులు బాసారని వారందరిని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా గురువారం స్పందన బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బందితో సహా పలువురు యువకులు 30 మంది వరకు రక్త దానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అమరులైన పోలీసు కుటుంబాలను కలిసి వారికి కూడా తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతామని అందులో భాగంగానే గురువారం హుజురాబాద్ ఏసీపి కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలీసులు విధుల పట్ల అంకితభావంతో పని చేస్తారని తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే వాడే నిజమైన పోలీసు అని సిఐ తెలిపారు. మేము ఇచ్చిన పిలుపుమేరకు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేసిన విలాసాగర్ గ్రామ యువకులకు తనుగుల గ్రామ యువకులకు అందరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞత లు తెలిపారు.

## రోడ్డెక్కిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాలు

• అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసుల భార్యలు రోడ్డుపై ధర్నా

• పోలీసుల భార్యలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

• ఒకే పోలీస్ విధానం ఉండాలని డిమాండ్



రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 24 (మనం న్యూస్): శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, రాజకీయ నాయకుల ఆస్తులకు, రక్షణ కల్పిస్తున్న పోలీస్ కుటుంబాలు గురువారం రోడ్డెక్కారు.సిరిసిల్ల జిల్లాలో అంబేద్కర్ చౌరస్తా 17వ పోలీస్‌బెటాలియన్ ఎదుట ఉదయం పోలీసు భార్యలు రోడ్డుపై ధర్నాకు దిగారు. రాష్ట్రంలో ఒకే పోలీసు విధానం ఉండాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు, పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీస్ భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, వారి డ్యూటికి చేస్తున్న పనికి సంబంధం లేదని ఆరోపణలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడే పోలీస్ వ్యవస్థలో ఏక్ పోలీస్ విధానాన్ని అనుసరించడం లేదని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. శాంతి భద్రతల కోసం రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కానిస్టేబుల్ వెట్టిచాకిరి చేస్తున్నా వారి కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు విధి నిర్వహణ పేరుతో ప్రభుత్వం వారిని కుటుంబాలకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.చివరకు నిరసన తెలుపుతున్న పోలీసుల భార్యలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ వ్యాన్ లో బెటాలియన్ కు తరలించారు. ఏది ఏమైనా నిత్యం ప్రజారక్షణలో భాగమైన పోలీసుల కుటుంబాలు రోడ్డెక్కడం, అది కూడా పోలీసుల సంస్మరణ వారోత్సవాల సమయంలో నిరసన తెలపడం సంచలనంగా మారింది. తమ భర్తల కోసం రోడ్డెక్కిన ఈ మహిళల, సమస్య పరిష్కారానికి పోలీస్ ఉన్నతాధికారులు త్వరగా చొరవ చూపేలా ప్రభుత్వం కూడా స్పందించిందని తెలుస్తుంది.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన



• పట్టణ రూరల్ సీఐ శ్రీనివాస్

వేములవాడ,అక్టోబర్ 24 (మనం న్యూస్):జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు రూరల్ ఎస్ఐ మారుతీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు పోలీసులు నిర్వహించే విధులు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్,బ్లూ కోల్ట్, డయల్ 100,షీ టీం భరోసా సెంటర్ గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల నడవడిక విద్యార్థి దశలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి చెడు వైపు వెళ్లకుండా చదువుపై శ్రద్ధ కొనసాగించి విద్యార్థులు మంచి మార్గంలో వెళ్లడం వల్ల ఎటువంటి ఫలితాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కలుషిత నీరుతో బ్రతకడమా... చావడమా...

• సామాజిక కార్యకర్త మద్దెల దినేష్



గోదావరిఖని,అక్టోబర్ 24(మనం న్యూస్):రామగుండం పారిశ్రామిక ప్రాంత సమీపంలో ప్రవహించే జీవనది ఐన గోదావరినదిలోన వివిధ పరిశ్రమల వ్యర్థాల ద్వారా వస్తున్న రసాయనాలు కలిసి విషపూరితమైన నీరు చేరుకొని ప్రవహిస్తుందని, దీని వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, చావడమా. బ్రతకడమా.అని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్థానిక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అసలు ఉన్నారా... లేరా... అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఆరోపించారు.ఏళ్ల తరబడి కాలుష్య నియంత్రణ అధికారులకు అనేక సార్లు చెప్పినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ.. నిర్లక్ష్యం చేయడం వారికి అలవాటుగా మారిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు జీవనది ఐన గోదావరి నది లోకి ప్రవహిస్తున్న ప్రమాదకరమైన కలుషిత విషపు నీరు పై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ,కేంద్ర కాలుష్య నియంత్రణ శాఖ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ గార్లకు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

వీణవంక, అక్టోబర్24(మనం న్యూస్):మండలంలోని బొంతుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెమీద పైప్‌లైన్ నిర్మాణ పనులకు జడ్పీనిధుల ద్వారా మూడు లక్షల రూపాయలు మంజూరుకాగా గ్రామ ఎంపీటీసీ చదువు స్వరూప- నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎండి.నిజముద్దీన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ జడ్పీ నిధుల నుండి పైప్ లైన్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించినందుకు ప్రస్తుత శాసనసభ్యులు,అప్పటి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పైప్ లైను నిర్మాణ పనుల ప్రారంభంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కే.రజిత, తాజా మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్,మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు



తిమ్మాపూర్, అక్టోబర్ 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య డిఫెన్స్,స్పోర్టస్ అకాడమికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీల కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పల్లె శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను.శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్, తదితరులు అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ శ్యాం సుందర్ రెడ్డి మాటాడుతూ... ఆటలలో గెలుపోటము లు సహజం అని, గెలిచిన వారు మరింతగా ఆటలలో మెలకువలు నేర్చుకొని రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.డి లెంకల మహిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి శ్రీనివాస్, కోచ్ శివ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని జాతర చైర్మన్ నియామకం



రేగొండ,అక్టోబర్ 24 (మనం న్యూస్) ః మండలం లోని తిరుమలగిరి శివారు గుట్టల్లో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర చైర్మెన్ గా తిరుమలగిరి గ్రామానికి చెందిన రెంటాల వెంకటస్వామిని నియమించారు. డైరెక్టర్లుగా కూర్మాచలం వెంకటేశ్వర్లు సుంకు జితేందర్ సుంకరి అనిత మునిగాల పాపారావు కారాట్ల పల్లి రాజేందర్ కడబోయిన భాస్కర్ మంద శివ చింతల బిక్షపతి లను ఎన్నుకున్నట్లు జాతర కమిటీ చైర్మన్ వెంకటస్వామి తెలిపారు ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ జాతర కమిటీ నియామకానికి సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ కమిటీని పాండవుల గుట్టల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలుగప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, వీరబ్రహ్మం, చల్ల గురుగుల సుదర్శన్ ,నడిపెల్లి వెంకట్రావు ,జంగిటి సుధాకర్, మంతెపూరి తిరుపతి ,గంట గోపాల్ తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోటీలకు విద్యార్థి ఎంపిక

మహా ముత్తారం,అక్టోబర్ 24 (మనం న్యూస్) ః మండల కేంద్రానికి చెందిన పుట్టల అనసూర్య రామయ్య ల కుమారుడు పుట్టల విష్ణువర్ధన్ మహాదేవపూర్ లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్నారు కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన కబడ్డీ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినందుకు విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29 నుండి నవంబర్ 3 వ తారీకు వరకు జరిగే పోటీలో చెన్నైలోని ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో జరిగే పోటీలో పాల్గొంటాడు అని శిక్షకుడు పక్కల రాజబాబు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 24 (మనం న్యూస్):** వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం గద్వాల్ మున్సిపల్ పరిధి, ఎర్రవల్లి లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న విధానాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. క్షేత్రసందర్శనలో భాగంగా మొబైల్ యాప్పు ఉపయోగించి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు వివరాలను తెలుసుకున్నారు. లేఅవుట్ ప్లాట్స్ ప్రాంతాన్ని , ప్లాట్ గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన రాళ్లను ఆయన పరిశీలించారు. లేఅవుట్ పేర్లు, యజమాని వివరాలు, చదరపు గజాల పరిమాణం, రోడ్డు ప్రభావిత ప్రాంతం వంటి అంశాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్లాట్ ఫోటోలను, లాటిట్యూడ్-లంగిట్యూడ్ నాలుగు పైపులు, డాక్యుమెంట్ల అప్లోడ్ విషయంలో ముఖ్యంగా లేఅవుట్ సంబంధిత పత్రాలపై పూర్తి జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ భూములను గుర్తిస్తూ, భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు, కోర్టు కేసులు ఇలాంటి విషయాలను పరిశీలించుకునలని సంబంధిత అధికారులకు సూచించారు.దరఖాస్తుదారులను సంప్రదించి సమయానుసారం అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ప్రతిరోజూ వచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి మొబైల్ యాప్లో నమోదు చేయడం జరగాలని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్, గ్రామ స్థాయిలో నీటి పారుదల శాఖ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరకాస్తులను త్వరగా పూర్తిచేయాలని నీటి పారుదల ఈ.ఈ కు ఆదేశించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పెండింగ్ దరకాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని డాక్యుమెంట్లు, లేఅవుట్ మ్యాప్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిపిఓ,పంచాయతీ కార్యదర్శి లకు పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా అప్రోచ్ రోడ్లు,రహదారికి ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. సమీపంలోని నీటి వనరులను పర్యవేక్షించాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, సంబంధిత దరఖాస్తుదారులను కాల్ చేసి, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, డిపిఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, ఆర్.ఐ లు ,ఎ.ఈ లు, పంచాయత్ సెక్రటరీ,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి



**రంగారెడ్డి,అక్టోబర్ 24 (మనం న్యూస్) :** జల్ పల్లి మునిసిపాలిటీ శ్రీవాసవినగర్ కాలనీ మల్లాపూర్ ఆర్ సి ఐ రోడ్డు వార్డ్ నెంబర్ 11లో సమస్యలు పరిష్కరించాలి అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి గురువారము బొడ్ల మల్లికార్జున్ , మూర్తి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలరోజుల నుండి కాలనీ బోర్ చెడిపోయింది. నీళ్ళు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.. కృష్ణా వాటర్ గురించి వాటర్ వర్క్స్ వారు పైప్ లైన్ వేశారు. కానీ అప్లై చేసుకొన్న స్పందించడం లేదు అని తెలిపారు. కాలనీ ఏర్పడి 24 సంవత్సరాలు అయినా రోడ్స్ గురించి పట్టించుకోకపోవడం శోచనీయం అని తెలిపారు. ఈ విషయంలో గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం శూన్యం. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## పేదల అండ మంత్రి దుద్దిళ్ల

**మహా ముత్తారం, అక్టోబర్ 24 (మనం న్యూస్) :** మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలలోని పీపీ స్థబంపల్లి గ్రామానికి చెందిన సుడిది ప్రవీణ్ గారికి రూ 1,25,000 ఎల్ ఓ సి మరియు సుడిది రంజిత్ కి 1,25,000 తల సర్జరీ కి సంబంధించిన(2,50,000) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం ఆర్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త ఇద్దరికీ కలిపి 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి లు మంజూరు చేయించి మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూ రు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## రుణాలను సకాలంలో చెల్లించాలి

**మహా ముత్తారం,అక్టోబర్ 24 (మనం న్యూస్) :** మండలంలోని కొర్లకుంట గ్రామంలో గురువారం కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు ఎస్ బి ఐ జనరల్, జీవన్ సురక్ష, జీవనజ్యోతి ప్రమాద బీమాలు ప్రతి ఒక్క ఖాతాదారుడు అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అలాగే రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు వారికి సహకరించాలని అలాగే తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మళ్లీ పెంచి రుణము ఇస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సైదా నాయక్, అకౌంటెంట్ కుమార్, కొర్లకుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, ఐకెపి వివోఏ మల్లేష్, రైతులు సంఘాలు పాల్గొన్నారు.

# పార్కింగ్ టెండర్ల పేరుతో రుసుమును వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నా

• ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి,అక్టోబర్ 24 (మనం న్యూస్) :** ప్రభుత్వం పార్కింగ్ టెండర్ల పేరుతో పార్కింగ్ రుసుము వసూలు చేయడం ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం ఆటోనగర్ ఇసుక లారీల అడ్డావారి వినతి మేరకు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అడ్డా నందు జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడ్డా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వం పార్కింగ్ టెండర్ల పేరుతో పార్కింగ్ రుసుము వసూలు చేయడం జరుగుతుందని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎలాంటి టెండర్ లేకుండా ఉచితంగా సదుపాయాలు కల్పించాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లారీల పార్కింగ్ అడ్డా ఆటోనగర్ ప్రధాన రహదారిపై ఉండడం వల్ల చుట్టుప్రక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ కి , అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి మరొక్కచోట వారికి అనువైన స్థలం కేటాయించలని కోరడం జరిగింది.వారు ఆటోనగర్ లోపల ఒక విశాలమైన స్థలం ఉచితంగా కేటాయించడం జరిగింది.ఇప్పుడు ప్రభుత్వం పార్కింగ్ టెండర్ పేరిట ప్రతి ఒక్క లారీల దగ్గర డబ్బులు వసూలు చేయడానికి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము అని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు కట్టకుండా ఉచితంగా లారీలు పార్కింగ్ చేయించడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ భారస పార్టీ అభ్యర్థి,సీనియర్ నాయకులు క్యామ మల్లేష్,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,ఇసుక లారీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వీ యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులు ఏం.డి.సలీం,ఆటోనగర్ న్యూ ఇసుక లారీల అడ్డ అసోసియేషన్ అధ్యక్షులుజగదీష్ యాదవ్,జనరల్ సెక్రటరీ సందీప్ రెడ్డి,దామోదర్ గౌడ్,కొత్తపేట అధ్యక్షులు మర్రి వెంకన్న, యాదగిరి , పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మైనర్ బాలిక మృతి... ఆత్మహత్యకు కారణం దొంగతనమా?



• యజమాని బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 24 (మనం న్యూస్):** దొంగతనం మోపడంతో అవమాన భారంగా భావించి ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక రాజేశ్వరి గురువారం చికిత్స పొందుతూ మృతి చెందిందని, మృతికి కారణమైన యజమాని బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు టి. క్రిష్ణ వేణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇంట్లో దొంగతనం జరిగితే 11వ తేదీన ఫిర్యాదు చేయడంపై అనుమానాలు ఉన్నాయి.పోలీస్ స్టేషన్ కు మైనర్ బాలికను పిలిపించే విచారణ చేయడంతో అవమానంగా భావించి మైనర్ బాలిక పురుగుల మందు సేవించిందని ఆత్మహత్య ప్రేరణకు కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై హత్యా నేరం సెక్షన్ ను వెంటనే అమలు చేయాలన్నారు. ఇంట్లో బంగారం దొంగతనం జరిగితే గద్వాల పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన బండ్ల రాజశేఖర్ రెడ్డి మల్దకల్ పోలీసులకు ఎలా ఫిర్యాదు చేస్తాడని బిజెపి పార్టీ ప్రశ్నిస్తుంది.దొంగతనం ఒకచోట జరిగితే మరోచోట ఫిర్యాదును ఎలా స్వీకరిస్తారని పోలీసులను బిజెపి ప్రశ్నిస్తుంది.ఇంతకు దొంగతనం జరిగిందా మరేదైనా కారణం ఉండొచ్చా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చికిత్స అందించే క్రమంలో అమ్మాయి విషయంలో అనేక విషయాలు బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది.వీటిని తప్పించుకునే క్రమంలో బాధిత కుటుంబాన్ని పరిహారం పేరుతో మచ్చిక చేసే ప్రయత్నాలు చేసినట్టు తెలుస్తుంది.చేసిన నేరం చాలా పెద్దది దీనిని పరిహారంతో అడ్డుకోలేరని నిందితులకు సరైన శిక్ష విధించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తప్పించుకు పారిపోయిన సీడ్ ఆర్గనైజర్ యజమాని అయిన బండ్ల రాజశేఖర్ రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.పోలీసులు బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాలని బిజెపి పార్టీ కోరుతుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పద్మావతి కౌన్సిలర్ రజక జయశ్రీ, మహిళా మోర్చా నాయకురాలుభారతి,వెంకటమ్మ, చంద్ర కళ ,లక్ష్మి తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యా బోధన అందించాలి

• జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి,అక్టోబర్ 24 (మనం న్యూస్):** విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఆదేశించారు. గురువారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీ (బాలుర) ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, హాస్టల్, మెస్ తదితర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించి, సబ్జెక్టుల వారిగా వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించడంతో పాటు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా, అర్థమయ్యే విధంగా బోధించాలని, తద్వారా వారు సులభంగా అర్థం చేసుకుని మంచి ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ లో ఉండాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యాసామర్థ్యాన్ని వర్ఫీలిస్తు ఉండాలన్నరు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారం చాలా అవసరమని, అందుకు మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, పాఠశాల ఫలితాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరు చేయాలి



• మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగాం జిల్లా కార్యదర్శి రాజారెడ్డి

**జనగామ, అక్టోబర్ 24(మనం బ్యూరో):** గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్గా ఐదురితో నియమించబడ్డ ఇందిరమ్మ ఇండ మంజూరులో గ్రామాలలో రాజకీయాలకతీతంగా నిజమైన లబ్ధిదాలని ఎంపిక చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. జనగామలో సిపిఐ జనగామ మండల సమితి సమావేశం కామ్రేడ్ ములకల లక్ష్మయ్య అధ్యక్షత వహించగా రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇవ్వాలని కార్యకర్తలను సమావేశంలో కోరారు. అలాగే రుణమాఫీని రెండు లక్షల పై దాటిన వారందరూ కూడా వెంటనే బ్యాంకులో వేయాలని, వర్షాకాలం, వేసంగి పంటలకు రైతు భరోసా డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రాజారెడ్డి కోరారు. గ్రామాలలో పార్టీ సభ్యత్వం త్వరలో పూర్తి చేసి శాఖా మహాసభలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నిర్మాణం చేయాలని, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చెల్లోజు మల్లేశం, లింగాల రాములు, మేడుదుల మల్లేశం, గూళ్ళ శ్రీహరి, సిద్ధి రాములు, శ్రీనివాస్, గుగులోతు రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన అధికారులు

**రంగారెడ్డి,అక్టోబర్ 24 (మనం న్యూస్) :** హయత్ నగర్ సర్కిల్ బి.యన్.రెడ్డి డివిజన్ లో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం రోజున జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పోలీస్ బందోబస్తు మధ్యన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు సీజ్ చేశారు.అక్రమ నిర్మాణాలపై అధికారుల వివరణ కోరగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని. అధికారులు అక్రమ నిర్మాణదారులను హెచ్చరించారు.

## బిఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

• చేవెళ్ల నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు టప్ప కృష్ణ



**చేవెళ్ల, అక్టోబర్ 24 (మనం న్యూస్) :** బిఎస్పీ పార్టీకి పూర్వ వైభవం తెస్తానని చేవెళ్ల నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు టప్ప కృష్ణ అన్నారు.గురువారం బిఎస్పీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి .దర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్,జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కాటేపాక రమేష్,జిల్లా ప్రదాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ పాల్గొని పార్టీ బలోపేతం కోసం ప్రస్తావించారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్షుడిగా టప్ప కృష్ణను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు నియామాక పత్రం అందజేసి శుభాకాంక్షలు చాటారు. నాపై విశ్వాసం కలిగిన పార్టీ పగ్గాలు అప్పజెప్పినందుకు ధన్యవాదములు తెలుపుతూ పార్టీకి పూర్వ వైభవం కోసం కృషి చేస్తానని టప్ప కృష్ణ అన్నారు.ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు అనంత రాములు,బిక్షపతి, ప్రభాకర్, ప్రశాంత్, యాదగిరి కాశీ విశ్వనాథ్ తదితరులున్నారు.

## పండుగలా సభ్యత్వ నమోదు చేపట్టాలి

• కందవాడ మాజీ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్



**చేవెళ్ల, అక్టోబర్ 24(మనం న్యూస్) :** బీజేపీ సభ్యత్వ నమోదును పండుగలా చేపట్టాలని కందవాడ మాజీ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ అన్నారు.బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీలో చేరేలా కృషి చేయాలన్నారు. యువత మోదీని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పనిచేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహాసభను విజయవంతం చేయండి



**చేవెళ్ల, అక్టోబర్ 24(మనం న్యూస్) :** మాదిగల మహాసభను విజయవంతం చేయాలనిరంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటన్నోల నరసింహ మాదిగ,ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేసారం శంకరరావు మాదిగ హాజరై మాట్లాడుతూ.... ఈనెల 29న మాదిగల మహాసభ తుక్కుగూడలో జరుగుతున్న సదస్సును విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ పై తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మాదిగ మరియు ఉపకులాల విద్యార్థి నిరుద్యోగులు యువకులు తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడిగల్ల ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల ఇన్చార్జ్ చేవెళ్ల మల్లికార్జున్ మాదిగ మొయిన మండల ఇన్చార్జ్ కొండిగారి మహేందర్ మాదిగ, సత్యానందం బాల్ లింగం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ సేవలు అందరూ వినియోగించుకోవాలి

**రంగారెడ్డి,అక్టోబర్ 24 (మనం న్యూస్) :** ట్రావెల్స్ సేవలు అందరూ వినియోగించుకోవాలి అనిటి పీసీసీ ప్రచార కమిటీరాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం దిల్సుఖ్నగర్ అన్నపూర్ణ క్లంపెక్స్ లో కృష్ణ మోహన్, ప్రవీణ్ లు నూతనంగా ఏర్పాటు చేసిన సదరన్ ట్రావెల్స్ బ్రాంచ్ కార్యాలయం నీ నల్గొండ ఎం పికుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ట్రావెల్ రంగాల్లో రాణించాలని ప్రయాణికులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాండురంగా రెడ్డి ,ఆలపాటి ప్రవీణ్, కార్తిక్, దివ్య,రామరావు , సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

మనం

Follow : @Manamnews

ఖమ్మం

## డెయిరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి

- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి
- పాడి రైతులకు శిక్షణ అందించాలి
- ఇందిరా మహిళా డెయిరీని సందర్శించిన కలెక్టర్



**ఎర్రుపాలెం, అక్టోబర్ 24(మనం న్యూస్):** ఇందిరా మహిళా డెయిరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరీ సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డెయిరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహి ళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే పాయంను కలిసిన గిరిజన రైతులు

- అటవీ హక్కుల ఛైర్మన్ మండారి సతీష్‌పై చర్యలు తీసుకోవాలి



**మణుగూరు, అక్టోబర్ 24(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజరం పంచాయతీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజనుల పోడు భూములు సర్వే చేస్తున్న క్రమంలో అడవి హక్కుల చైర్మన్ గా ఉన్న కొండాయిగూడెం గ్రామస్తుడు మండారి సతీష్, పెద్దపల్లి గ్రామస్తులు 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామని ఎకరానికి 1000 రూపాయలు చొప్పున 30 మంది దగ్గర 90, 000 వేల రూపాయలు వసూలు చేశాడని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకు గిరిజన రైతులు ఫిర్యాదు చేశారు. డబ్బులు తీసుకొని తమకు పోడు పట్టాలు చేయకపోగా పైగా మా గ్రామాలలో ఎట్టి జోగయ్య 3.1/2 ఎకరాలు, మడకం పెద్ద సోమయ్య 4 ఎకరాల భూములలో మండారి సతీష్ 7.02 ఎకరాల భూమిని అతని పేరు మీద పట్టా చేయించుకున్నాడని తెలిపారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని అడ్డుపెట్టుకొని అధికారులతో కుమ్మక్కై దోచుకుని అక్రమంగా తమ భూములు పట్టా చేయించుకున్నాడని వాపోయారు. ఇదేమని అడిగితే తమను బెదిరిస్తున్నాడని, ఆ పట్టాను రద్దుచేసి మండారి సతీష్ అతనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం



- మౌలిక వసతుల కల్పనకు కృషి
- అభివృద్ధి పనుల్లో అధికారుల అలసత్వం తగదు
- నాణ్యత లోపిస్తే చర్యలే
- కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పాల్వంచ, అక్టోబర్ 24( మనం న్యూస్ ):**పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో చిన్న బంగారు జాల, గుడిపాడు, శ్రీనివాస్ కాలనీ, ఇందిరా కాలనీ, వనమా కాలనీ, కాంట్రాక్టర్స్ కాలనీలో సీసీ రోడ్స్, డ్రైన్లకు సుమారు రెండు కోట్ల 28 లక్షల నిధులతో శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులపై ఫైరయ్యారు నాచురకం పనులు చేస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేద్దామని గడిచిన 10 నెలల కాలంలో అనేక నిధులు తీసుకొచ్చి, అనేక ప్రాంతాల్లో డ్రైన్లు, రహదారులు ఏర్పాటు చేశామన్నారు. రూ 450 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయానికి ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే అనుమతులు వస్తాయని అన్నారు. అధికారులు మున్సిపాలిటీ స్లమ్ ఏరియాలో వారానికి ఒక్కసారైనా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు పారిశుద్ధం, మంచినీళ్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, మున్సిపల్ డీఈ స్వరూప రాణి, మిషన్ భగీరథ, ఎలక్ట్రికల్ ఏ డీ ఈ లక్ష్మణ్‌సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వీసంశెట్టి పద్మజ, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నేరళ్ల రమేష్, శనగరపు శ్రీనివాస్, వెంకటరామయ్య, ఎస్.కె రెహమాన్, ఎస్కే గౌస్, ఎస్కే కరీం, ఎస్కే కరీం , టిడిపి నాయకులు కనగాల అనంతరాములు, ఎలమర్తి అప్పారావు, రవి, నరేందర్, ఆదినారాయణ, నిమ్మల రాంబాబు( ప్రజా పందా), ఎస్కే లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎస్కే ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# మన్నెం వీరుడు కూరం వీరాస్వామి

- సాహస వీరుడిని మరచిన చరిత్ర
- కాకతీయులను ఎదిరించిన ధైర్యశాలి
- ఆదివాసీలచే పూజలందుకుంటున్న యోధుడు
- ఆలయం నిర్మించాలని అభ్యర్ధన

**చర్ల, అక్టోబర్ 24 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తిప్పాపురం ఆదివాసి గ్రామానికి ఓ చారిత్రాత్మక చరిత్ర కలిగిన గిరిజన గ్రామంగా పేరు పొందింది. మన దేశానికి స్వతంత్రం రాక పూర్వం కాకతీయుల సామంతుల రాజుల పాలన లో ఈ ప్రాంతం ఉండేది. గండింకోట సామంత రాజుల సర్వసైన్యాధ్య క్షునిగా మన్య వీరుడు కూరం వెంకట వీరాస్వామి మంచి పేరు ప్రతిష్టలను తెచ్చుకున్నారు. ఈ యదార్ధ సంఘటన వివరాలు గ్రామ పూర్వికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ..చర్ల లోని గుడింకోట సామంత రాజు మేదిని రాయుడి పాలనలో ఉండేది. ఈ రాజు వద్ద కూరం వెంకట వీరాస్వామి సర్వ సైన్యాధ్యక్షుడిగా విధులు నిర్వహించే వాడు. అత డు భార్య తో కలిసి తిప్పాపురం గ్రామంలో నివాసం ఉండేవారు. రోజు విధుల కు వచ్చి విధులు ముగించుకున్న అనంతరం తిరిగి ఇంటికి చేరుకునేవాడు. ఒక ఏడాది కరువు కాటకాల కారణంగా గడింకోట ప్రజలు పన్నులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే అదునుగా భావించిన కాకతీయ ప్రభువులు సామంత రాజ్యాలను వశపరు చుకోవాలని భావించి తమ సేనలను గడింకోటను ముట్టడించాయి. మేదిని రాయు డుడి సైన్యం వీరాస్వామి నేతృత్వంలో కాకతీయులతో వీరోచిత పోరాటం చేసారు. సామంతరాజు మేదిని రాయుడు కాకతీయ సైన్యం చేతిలో అంతఃపురంలో బంది అయిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న సర్వ సైన్యాధ్యక్షుడు వీరాస్వామి అదర క బెదరక కాకతీయ సైనికులపై యుద్ధానికి దిగాడు. వేలమంది సైన్యం, ఆయు దాలు కలిగిన కాకతీయులను వీరాస్వామి సేనలు వీరోచి తంగా పోరాటం చేసి కొన్నాళ్ల పాటు కట్టడి చేసారు. చివ రకు కాకతీయుల బలగం ముందు వీరాస్వామి సేనల బలం సరిపో లేదు. ఆ పోరులో వందల మంది వీరాస్వా మి నేతృత్వంలోని సైనికులు అశువు లు బాసారు. సాయంత్రానికి రోజు ఇంటికి వచ్చే భర్త ఎంతకీ రాకపోవడంతో వీరుడు వీర స్వామి భార్య వనగూడెం నేటి తిప్పాపురం గ్రామానికి చెందిన మహిళలను తన వెంట తీసుకుని కా రు చీకటిలో దివిటీల వెలుగుల నడుమ15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చర్ల గడింకోటకు చేరుకున్నారు. గడింకో టలో ఎక్కడ చూసినా ఆమెకు శవాల గుట్టలే కనిపి ంచాయి. రక్తపు మడుగులో పడి ఉన్న భర్తను చూసి ఉబికి వస్తున్న దుఃఖాన్ని దిగమింగు కొని భర్త శవాన్ని తన భుజాన వేసుకొని తిరిగి తిప్పాపురం గ్రామానికి చేరుకుంది. ఊరి కి ఆగ్నేయ దిశగా ఉన్న చెరు వు సమీపంలో చితిని పేర్చి ఆ చితి మీద భర్త శవాన్ని ఉంచి ఆవు నెయ్యి పోసి ఆ అమర వీరునికి గూడెం ప్రజల సమక్షంలో అంత్యక్రియలను నిర్వ హించింది. ఆనాటి ఆచా రాల ప్రకారం భర్తతో పాటు ఆ చితిమంటల్లో పడి ఆమె ఆత్మ హత్యకు పాల్పడింది. ఆనాటి నుండి వీర మరణం పొందిన వీరస్వామి దంపతుల త్యాగాన్ని మరవకుండా నేటికీ ఆదివాసీలు ఆరాధ్య దైవంగా భావిస్తూ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు. త దుపరి కాలంలో విగ్రహం వద్ద గుప్తనిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు అనేక మార్లు తవ్వకాలు జరిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఆదివాసీ వీరుని ఘణతను చరి త్రకారులు, పాలకులు మరిచారు. అధికారులు పాలకులు స్పందించి చరిత్ర మరిచిన మన్యం వీరుడు వీరస్వామి కి దేవాలయం నిర్మించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.



# నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ



- మత్స్యకారులు సద్వినియోగం చేసుకోండి
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, అక్టోబర్ 24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మత్స్యకారులకు నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శుక్రవారం కామేపల్లి మండలం పాత లింగాల పెద్ద చెరువులో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వార 100 శాతం రాయితీ పై ఉచిత చేప పిల్లలు పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రభుత్వం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రతిదీ నెరవేర్చుకుంటూ వస్తుందని, మన ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను ఇచ్చిందని, వాటిని మంచిగా పెంపు చేసుకొని సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగాలని, అలాగే మత్స్యకార సొసైటీ సభ్యులకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ పథకాలను అందే విధంగా కృషి చేస్తానని, ప్రతి సభ్యుడు ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ కల్పించుకోవాలని వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని సందర్భంగా పేర్కొన్నారు సొసైటీ సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగి తే ప్రభుత్వం ద్వారా ఎక్స్గ్రేషియా చెల్లించటానికి ప్రభుత్వంతో మాట్లాడుతాన ని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫిషరీస్ ఏడి జి రాజా నరసయ్య తాహసిల్దార్ సుధాకర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల ఏవో తారాదేవి మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మామిడాల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతులక్ష్మయ్య, గబురు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ మాజీ ఎంపీపీ మా లోతు సరిరామ్ నాయక్, దేవుళ్ళ రామకృష్ణవరి కోళ్ల సైదులు మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కిన్నెర రాఘవులు, నల్లమోతు వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్, అజ్మీర్ అర్జున్, ఇట్ట శ్రీనివాస్, మధ్యాహ్నపు రమేష్, చామంతుల విశ్వనాథం, భూక్య సీతారాములుతోటకూరి శ్రీను, ఎరుకల రమేష్, కృష్ణ నాయక్, ,పండగ కోటి, మాజీ ఉప సర్పంచ్ బానోత్ బాబు నాయక్, బాలు నాయక్, మాలోతు భావు సింగ్, మాలోత్ ప్రేమ్ కుమార్, బొందల వెంకటేష్, బూరుగు వీరయ్య ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


# సొసైటీ రెండు వర్గాల వివాదం

- అధికార పార్టీపై అపవాదు
- ద్వంద్వ వైఖరి నేతల తీరుపై జోరుగా ప్రచారం

**మణుగూరు, అక్టోబర్ 24(మనం న్యూస్):** మణుగూరు పట్టణంలోని ఓ సీజ్డ్ ఇసుక వివాదం చినికి చినికి గాలి వానలా మారింది. అటు ఇటు తిరిగి అసంతృప్తులకు ఆయుధంగా మారి వేలంపాట పాడి దక్కించుకున్న వారికి తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ ఓటమికి కృషి చేసిన వ్యక్తికి కట్టబెట్టాలని కాంగ్రెస్ లోని కొందరు వ్యక్తులు చూడటం విశేషం. పాట పాడి దక్కించుకున్న తనకు హక్కు ఉంటుందని బాధ్యుడు, అన్ని రూల్స్ మాట్లాడితే మా మాట వినకపోతే చూద్దాం అంటూ.. కొందరు ఇలా కాంగ్రెస్ ఓటమికి కృషి చేసిన వారికే హస్తం నేతలు వంతపాడుతూ పార్టీని బదనాం చేసున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలోని చినరావిగూడెం సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీలో గతంలో నడిపిన రైజింగ్ కాంట్రాక్టర్ సమయం ముగిసింది. దీంతో మిగిలిన ఇసుకను సీజ్ చేసి వేలంలో ఇసుకను దక్కించుకున్న వ్యక్తిని భయబ్రాంతులకు గురి చేసి దక్కించుకోవాలని కొందరు వ్యక్తులు రాయభారం చేశారని ప్రచారం జోరందుకుంది. ఆది కుదరకపోవడంతో అతను దగ్గరగా ఉండే అధికార పార్టీ నుంచి దూరం చేస్తే వని సులువుగా మారుతుందనే ఉద్దేశంతో ఇంటి మనుషులే ఉప్పు అందించి బదనాం చేస్తూ శూన్య ఆనందం పొందుతున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

### ఎందుకు ఇలా..

పినపాక నియోజకవర్గం సహజ వనరులకు పెట్టింది పేరు. బొగ్గు నిక్షేపా లు, మట్టి, గ్రావెల్, ఇసుకతో పాటు చెంతనే గోదావరి, బీటీపీఎస్, జియోథర్మల్ ప్లాం ట్లు మండల కేంద్రమైన మణుగూరులో భాగంగానే ఉన్నాయి. గతంలో వివిధ సొసైటీలతో మాట్లాడుకుని రైజింగ్ కాంట్రాక్టర్లుగా అవతారమెత్తిన కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే అధికార పార్టీలో కొందరికి మామూళ్లు ఇస్తూ వనులు చక్కబెట్టుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఇందులో భాగంగానే సీజ్ చేసిన ఇసుక గతంలో నడిపిన కాంట్రాక్టర్కి కట్టబెట్టి తీసుకున్న రుణం తీర్చుకోవాలని కొందరు చూస్తున్నట్లు ప్రచారం ఊపందుకుంది. తాము చెప్పింది నడవాలనే ధోరణితోనే చిన్న సాయాలు చేస్తూ నయానో భయానో పార్టీకి దూరం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతున్నారని కొందరు కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పెద్దలు కలుగజేసుకుని నియోజకవర్గంలో రెండు నాల్కల ధోరణితో అటు ప్రతిపక్ష నాయకుల్ని యుద్ధం చేయమని ఇటు అధికార పార్టీ లో సమస్యకు పరిష్కారం చూపుతున్నట్లు ద్వంద వైఖరికి చెక్ పెట్టకపోతే పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్ర పరిస్థితులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## జిల్లాకు చేరుకున్న గవర్నర్

- ఘన స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పి, ఐటిడిఏ పిఓ



**భద్రాచలం, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గురువారం రాత్రి చేరుకున్నారు. బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో గవర్నర్ కు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ ,పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి, అర్చక స్వాములు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్‌కు సాంప్రదాయపరంగా పూజలు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో ,పినపాక శాసనసభ్యులు ,దేవస్థానం ఈవో ఇతర అధికారులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గవర్నర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ,భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .శుక్రవారం గవర్నర్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## హనుమకొండ

## కలెక్టరేట్‌లో నవంబర్ 2న సమావేశం

**మహబూబాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణ బిసి కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా నవంబర్ రెండవ తేదీన హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమావేశం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని కులాల, సామాజిక వర్గాల, సర్వే పై వారి వారి కులాల లో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, ఆర్థిక, సామాజిక ,అభ్యర్థనలు వినతి పత్రాలు అందజేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఒక్కొక్కరు 6 సెట్లు, పాటు అఫిడవిట్ (20/- రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై) సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ని అన్ని సామాజిక వర్గాల కులాల ప్రతినిధులు ప్రజలు గమనించి ఈ సమావేశంలో పాల్గొనవచ్చని ఆయన కోరారు.

# చేసిన చోటేల్ల..చిత్కారాలేనా..?

- ఆయన రూటే సపరేటు
- ఉద్యోగం చేసిన ప్రతి చోట ఆ అధికారిది ఇదే తంతు నిన్నచింతలపాలెం - నేడు అర్వపల్లి
- సహ ఉద్యోగులు సిబ్బంది లబోదిబో
- ఆ అధికారిపై నిజాయితీగా విచారణ అనుమానమే...,?
- జిల్లా పాలనా అధికారి జోక్యం ఆవశ్యం
- విచారణ చేసి చర్యలు తీసుకుంటాం జడ్పీ సీఈవో



**సూర్యాపేట, అక్టోబర్ 24 (మనం ప్రతినిధి) :** మండల స్థాయి ఉన్నతా అధికారి ఆయన.. ఆయనేంటో.. ఆయన పనితీరు ఏంటో ఎవరికి అర్థం కాక ఆ అధికారి పనిచేసిన చోటేల్ల మండల స్థాయి ఉద్యోగులు ఆయన చేష్టలతో సతమతమవుతూ లబోదిబో అంటున్న., ఆయన మాత్రం నేనింతే. ఎవరు ఏమనుకుంటే నాకేంటి...? అన్న తరహాలోనే వ్యవహరిస్తూ నిత్యం నిప్పులు కక్కుతూ ఎప్పుడు మండల ఉద్యోగు నోళ్లలో చిత్కారాలకు గురువుతుంటారు. అ అధికారి పనిచేసే మండలంలోని ఉద్యోగులన పై తన అధికార దర్పాన్ని అడ్డంపెట్టుకుని ఏదో ఒక తీరున హింసించి పైశాచిక ఆనందం పొందటమే అధికారి తీరని స్థానిక ఉద్యోగులు బహిరంగంగానే విమర్శిస్తుండ గమనర్హం.. సంబంధిత అధికారి ఉద్యోగులను నరకయాతన పెడుతున్న తీరును అక్కడి ఫిర్యాదులను పసిగట్టిన సంబంధిత శాఖ అధికారులు మరో మండలానికి బదిలీ చేయడం జరిగింది అయినా ఆ అధికారిలో చెప్పుకోదగ్గ మార్పు రాకపోవడం సంబంధిత శాఖ జిల్లా పరిషత్ ఉద్యోగులను సైతం కలవరానికి గురి చేసినట్లు సమాచారం.ఆఅధికారికీ జిల్లా లోని తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని జాజిరెడ్డిగూడెం మండలానికి ఇటీవల కాలంలో బదిలీ చేయడం జరిగింది.అయితే ఆ అధికారి ఇక్కడ కూడా తన తీరు తెన్నుల్లో మార్చు కోక పోవడం.. మళ్లీ అదే తంతను కొనసాగిస్తున్నాడంటూ ఉద్యోగులు చెవులు కొరుక్కోవడం తెలుస్తుంది. ఈ అధికారి వ్యవహరిస్తున్న తీరుపై ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసేందుకు రేపో మాపో సిద్ధమవుతున్నట్లు సమాచారం...... అసలు విషయంలోకి వెళితే... జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో పాటు ఉపాధి హామీ ఉద్యోగులు గ్రామ కార్యదర్శులపై తన జులుం చూపిస్తున్నారంటూ ఉద్యోగుల ఆరోపిస్తున్నారు సిబ్బంది పట్ల తరచూ చిరాకు చూపుతూ మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకర మాటలతో ఎంతలా అంటే వితంతువులు తనకు ఎదురు కూడా రావద్దంటూ అవహేళన చేస్తారని కొందరు ఉద్యోగులు బహిరంగంగానే ఆరోపణ గుప్పిస్తున్నారు ఇదిలా ఉండగా మహిళా ఉద్యోగులతో వీడియో కాల్ మాత్రమే మాటాడతా అంటూ సదరు మహిళా ఉద్యోగులకు ఈ మండల అధికారి హుకుం జారీ చేయడం ఇదేమని ప్రశ్నిస్తే మిమ్మల్ని చూస్తూ మాట్లాడతా అంటున్నాడని మహిళా సిబ్బంది బోరుణ విలపిస్తూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు ఒంటరిగా మాత్రమే మహిళ సిబ్బందిని క్షేత్రస్థాయి పలుల పరిశీలనకు రావాలని చెప్పడం ఏమిటి అని మహిళా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే తాము చెప్పుకోలేని విధంగా ఇబ్బందుల కి గురవుతున్నామని కొందరు ఉద్యోగులు చెప్పడం గమనార్ధం ఇలా ఉపాధి హామీ ఉద్యోగులు సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు పై తన అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధికారి తీరు పట్ల గతంలో పనిచేసిన మండలంలో ఉద్యోగులు సైతం తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ఇప్పటికీ గుర్తు చేస్తారు గతంలో ఇక్కడ పనిచేసిన మండల అధికారుల చేత విధి నిర్వహణ విషయంలో ప్రశంసలు పొందిన తమకు ఈ అధికారి రాక అనుసరించే వ్యవహార శైలితో ఏంటి ఇలాంటి తలనొప్పి అంటూ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు ఈ అధికారి మెంటల్ టార్చర్ ఇప్పటివరకు భరిస్తూ వస్తున్నామని చేయని తప్పులకు సైతం తమను వేధింపులకు గురి చేస్తున్న అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు కొందరు గ్రామ కార్యదర్శిలు సిబ్బంది దీనిపై సంబంధిత ఆ శాఖ జిల్లా అధికారి కి అదేవిధంగా జిల్లా పాలన అధికారిని సైతం కలిసి తమ గో దును వినతి పత్రం రూపంలో తెలియజేస్తామని ఉద్యోగులు చెప్పడం గమనార్ధం

**ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో లేకుండానే విచారణ**

జాజిరెడ్డిగూడెం మండలంలో ఎంపీడీవో క విధులు నిర్వహిస్తున్న అధికారి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉపాధి హామీ ఉద్యోగులు సిబ్బంది కొంతమంది గ్రామ కార్యదర్శులు జిల్లా పరిషత్ సీఈఓ కు ఫిర్యాదు చేయగా వెంటనే డిప్యూటీ సీఓను సంబంధిత మండలానికి వెళ్లి విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు కానీ విషయం ఏమిటంటే.విచారణ కొరకు అక్కడికి వచ్చిన డిప్యూటీ సీఈవో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో లేకుండానే విచారణ చేయడం గమనార్ధం

**విచారణలో ఆరోపణలు నిజమని తేలితే అధికారిపై చర్యలు సీఈవో**

అర్వ పల్లి మండల ఎంపీడీవో తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆ అధికారిపై మండల పరిషత్ ఉద్యోగులు ఫిర్యాదు చేయడం వాస్తవమేనని వెంటనే డిప్యూటీ సీఈఓ ను విచారణ చేపట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని కోవడం జరిగిందని సీఈవో మనం.. ప్రతినిధితో తెలిపారు.ఒకవేళ ఎంపీడీవో పై ఉద్యోగులు సిబ్బంది చేసిన ఆరోపణలు విచారణలో నిజమని తేలితే శాఖపరమైన చర్యలు తప్పవని సీఈవో హెచ్చరించారు.

**జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్న సిబ్బంది**

ఇది నిర్వహణ పట్ల దురుసుగా మాట్లాడుతూ ఇష్ట రీతిలో వ్యవహరిస్తున్న స్థానిక ఎంపీడీవో పై శుక్రవారం ఉపాధి హామీ సిబ్బంది గ్రామ కార్యదర్శులు జిల్లా పాలనా అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

## పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం




**నేరేడుచర్ల,అక్టోబర్ 24(మనం న్యూస్) :** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాల్టీ రామాపురానికి చెందిన నాగమల్ల శ్రీను, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం చేయించుకున్నారు.ముఖ్యమంత్రి సహా నిధి దరఖాస్తు చేయగా అతనికి మంజూరైన 60,000 చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని అప్పు అయిందని బాధపడవద్దని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తఫా,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు,07 వార్డు ఇంచార్జీ కొదమగుండ్ల నాగరాజు,కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి హరిబాబు, బొల్లేదు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టు రైతులకు నైపుణ్య శిక్షణ ప్రారంభం




**గరిడేపల్లి,అక్టోబర్ 24(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న,సెరికల్చర్ పై ఆసక్తి గల రైతులకు గడ్డిపల్లి కేవీకే లో మూడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి సూర్యాపేట మరియు రంగారెడ్డి జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ ఏ ముత్యాలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి రైతుల నుద్దేశించి మాట్లాడారు.ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని అధిక ఆదాయం పొందవచ్చన్నారు.పట్టు ఉత్పత్తి,మార్కెటింగ్ అంశాలపై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగు సహకారం అందిస్తున్నామన్నారు. దేశంలో పట్టు 39 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 65 వేల టన్నులు ఉందని,పట్టు పురుగుల సాగు చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేశ్,ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వినోద్ యాదవ్,డా. ఉషా రాణి,డా రాఘవేందర్ టెక్నికల్ ఆఫీసర్స్,కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్,నరేశ్,రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పెన్ పహాడ్,అక్టోబర్ 24(మనం న్యూస్) :** మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన మేకపోతుల సంతోష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం వందమంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని మేకపోతుల సంతోష్ కవిత దంపతులు అన్నారం బ్రిడ్జి శ్రీ కనక దుర్గా భవాని దేవాలయములో నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించారు అన్నదానం చేసిన కుటుంబాన్ని స్వాములు దీవించారు హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబం ఉండాలని కోరుకుంటునట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రామినేని ఆనంద్ , మీసాల వెంకన్న, జల్లా సాయిరాం, అప్పయ్య ,సత్యనారాయణ, ఉపేందర్, శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిశోర్‌కుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్24(మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ పేద ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తున్న వెంట్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కిశోర్‌కు లేదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, యాదగిరి, మధు, మల్లయ్య, రవి, ప్రవీణ్, కుమార్, సైదుల కిరణ్, సర్దార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీపిటీయు మండల కమిటీ ఎన్నిక



**పెన్‌పహాడ్, అక్టోబర్ 24(మనం న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని విస వరం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన గురు వారం నిర్వహించారు. ఈసమావేశా నికి జిల్లా అధ్యక్షులు భూపతి శ్రీని వాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లా డుతూ ప్రభుత్వం ఆపిన ఐదు డీఏల ను వెంటనే ప్రకటించాలని పీఆర్‌సిని ఏర్పాటు చేసి అమలు చేయాలని ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆనం తరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మండల పరిధిలోని లింగాల ఎంపీపీఎస్ పాఠశాలలో విదులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విసవరం శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని ఎంపి యూపిఎ స్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బుర్రి శ్రీనివా స్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఎన్నికల అధికారి కడపర్తి శ్రీనివాస్‌నా యుడు ప్రకటించారు. ఈసందర్భం గా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇంద్రసేనారావును పరామర్శించిన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



**పెన్‌పహాడ్, అక్టోబర్24(మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తూముల ఇంద్రసేనారావు ఇటీవల అనారోగ్యానికి గురికాగా స్తానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం ఆయన నివాసానికి విచ్చేసి పరామర్శించారు. ఈసందర్బ ంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పీఎ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# తండ్రి కర్మ చేస్తూ తనయుడు మృతి

- పిండ ప్రధానం అనంతరం కోనేరులో స్నానానికెల్లి మృతి
- కుటుంబ సభ్యుల కళ్ల ముందే నీట మునిగి మృత్యువాత



**ఆత్మకూర్(ఎస్)అక్టోబర్24(మనం న్యూస్):** మృతి చెందిన తండ్రి ఖర్మకాండ చేస్తూ స్నానానికి వెళ్లి కోనేరులో మునిగి తనయుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోలోజు మహేష్‌చారి (22) నెల రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందిన తండ్రి ఖర్మకాండ చేసి కోనేరులో స్నానానికెళ్లి ప్రమాదశాత్తు జారిపడి మృతి చెందాడు. తండ్రి రుక్నాచారికి ఇద్దరు కూతుర్లు ఒక కూమారుడు ఉండ గా 15 ఏళ్ల క్రితం నూతనకల్ మండలం ఎర్రపాడ్ గ్రామానికి బతుకు దెరువు కోసం వెళ్లాడు. అక్కడే బంగారం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల రుక్నాచారి ఆనారోగ్యం పాలయ్యాడు. తిరిగి సొంత గ్రామమైన పాత సూర్యాపేటకు వచ్చారు. చికిత్స పొందుతూ గత నెల రోజుల క్రితం రుక్నాచారి మృతి చెందాడు. గురువారం బ్రహ్మణులు చెప్పిన విధంగా తండ్రికి ఖర్మకాండ చేసేందుకు కొడుకు మహేష్‌తో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ సమీపంలో ఉన్న చక్రయ్య గుట్ట వద్దకు వెళ్లి ఖర్మకాండ పిండపాయితాల కార్యక్రమం చేశారు. అనంతరం గుట్టపై ఉన్న కోనేరులో ఒడ్డున మహేష్ స్నానానికి దిగాడు. ప్రమాదవ శాత్తు కాలు జారి నీటిలోకి జారాడు. మహేష్‌తో పాటు బంధువులు పర్నాచారి ఆంజనేయులు స్నానం చేస్తూ కాపాడే ప్రయత్నం చేయగా మహేష్‌కు ఈత రాకపోవడంతో మునిగి పోయాడు. కళ్లముందే నీటిలో మునిగిన మహేష్ ఎప్పటికి తేలక పోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదించారు. పరిసర ప్రాంతాల రైతులు వచ్చి కోనేరులో మహేష్ మృతదేహంను తీశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి పోలోజు విషయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శంకర్‌నాయక్ తెలిపారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం



**తిరుమలగిరి, అక్టోబర్ 24(మనం న్యూస్):** తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని గడిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యమాకారులు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో పడిన కష్టనష్టాలు చర్చింకొని ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. తెలంగాణ సాధించుకునేందుకు బార్యబిడ్డలు కుటుంబాలను వదిలి ఎన్నో కేసులలో ఇరుక్కొని ఆర్థికంగా నష్టపోయి తెలంగాణ సాధించుకుంటే తమ పిల్లల భవిష్యత్తు తమ భవిష్యత్తు బంగారమవుతుందని ఆశతో ఎంతో కష్టనష్టాలకు వచ్చిన ఉద్యమకారులుగా పోరాడితే నేడు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటిలో ఎవరు లేని అనాధగా మిగిలిపోయారని ఉద్యమకారులు ఆవేధన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కూడా ఉద్యోగాలు లేవు. దీంతో ఉపాధి కరువై కుటుంబ పోషణ కోసం రోడ్డు పడుతున్న పట్టించుకునే ప్రభుత్వాలే లేక పోవడం బాదాకరమన్నారు. ఆనాటి ఉద్యమ సమయంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారున్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న తిరుమలగిరి నియోజకవర్గ స్థాయి ఉద్యమకారుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి, కోతి మాధవి, ఉద్యమకారులు పేరాల యాదగిరి, బైరెడ్డి ఏసీరెడ్డి, ఎండి రెహ్మాన్‌అలీ, వేల్పుల నర్సయ్య, పాక సోమయ్య, రాంకుమార్, కొత్తగట్టు యాకయ్య, కొండ మహేష్, గోడిశాల శ్రీను, గఫార్‌ఖాన్, వీరనారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఎంపీడీవో

- మాకు వద్దు ఈ ఎంపీడీవో అంటూ కార్యలయం ఎదుట నిరసన



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్24(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వరిస్తున్న టి. పవన్‌కుమార్ కార్యాలయ సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవరిస్తున్నాడని నిరసిస్తూ గురువారం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా పలువురు కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాధిహామీ ఉద్యోగులందరని చిన్న చూపు చూస్తు మహళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కార్యాలయంలో పనిచేసే వితంతువులు నేను వచ్చేటపుడు నాఎదురు పడకూడదని మహిళలు నాతో మాట్లాడేటప్పుడు వీడియో కాల్ చేసే మాట్లాడలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళ ఉద్యోగులు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని లేకపోతే మండలంలో పనిచేసేవలందరం మూకుమ్మడిగా సెలవులపై వెళ్తామని చెప్పారు. కాగా ఇట్టి విషయాన్ని సీఈవో దృష్టికి తీసుకెళ్లగా విచారణకు డిప్యూటి సీఈవో శిరీషను పంపించారు. ఈసందర్బంగా ఆమె కార్యాలయంలో విచారణ చేసి ఉన్నాధికారులకు నివేధకను పంపిచినట్లు తెలిపారు.

# చాంపియన్‌కు షాకిచ్చిన టీమిండియా..

• తొలి వన్డేలో భారీ విజయం



టీ20 వరల్డ్ కప్ విజేత న్యూజిలాండ్‌కు భారత మహిళల జట్టు భారీ షాకిచ్చింది. వరల్డ్ కప్ చాంపియన్ అయిన సోఫీ డెవినె బృందానికి వారం రోజులు గడువక ముందే టీమిండియా తొలి ఓటమి రుచి చూపింది. అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రాధా యాదవ్(3/35), సైమా థాకూర్(2/26)లు చెలరేగగా భారత్ 56 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మహిళల టీ20 వరల్ కప్ విజేతగా భారత్కు వచ్చిన న్యూజిలాండ్‌కు ఊహించిన ఓటమి ఎదురైంది. ఆల్రౌండ్ షోతో భారత జట్టు అదరగొట్టగా కివీస్ ఘోర పరాజయం మూటగట్టకుంది. 228 పరుగుల ఛేదనలో తడబడిన కివీస్ ఆలౌటయ్యింది. భారత బౌలర్లలో సైమా థాకూర్(2/26) సంచలన ప్రదర్శనతో న్యూజిలాండ్ బ్యాటర్లను బెంబేలెత్తించింది. ఆఖర్లో రాధా యాదవ్(3/35) తన స్పిన్ మ్యాజిక్ చూపడంతో కివీస్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఈడెన్ కార్సన్(0) 10వ వికెట్గా ఔట్ కావడంతో టీమిండియాకు అద్భుత విజయం సాధించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్లో లీగ్ దశలోనే ఇంటికొచ్చేసిన భారత జట్టు స్వదేశంలో పంజా విసిరింది. మెగా టోర్నీలో తమపై 65 పరుగుల తేడాతో గెలుపొందిన కివీస్ను ముప్పతిప్పలు పెట్టింది. తొలుత ఓపెనర్ షఫాలీ వర్మ(33) మెరుపులకు తెజల్ హసబ్నిస్(42), దీప్తి శర్మ(41)ల సాధికారిక ఇన్నింగ్స్ తోడవ్వడంతో టీమిండియా 44.3 ఓవర్లో 227 పరుగులకే ఆలౌటయ్యింది. స్వల్ప ఛేదనలో కివీస్ గెలుపు ఖాయమనుకున్నారంతా. కానీ, అంతా తలకిందులైంది. ఓపెనర్ సుజీ బేట్స్(1)ను సైమా థాకూర్ డగౌట్కు చేర్చి కివీస్ను ఒత్తిడిలో పడేసింది.

### 79 పరుగులకే 4 వికెట్లు

ఆ తర్వాత జార్జియా ప్లిమ్మర్(25), లారెన్ డౌన్(26)లు జట్టును ఆదుకున్నారు. అయితే.. దీప్తి శర్మ డేంజరస్ ప్లిమ్మెర్ను వెనక్కి పంపగా.. డౌన్ను రాధా యాదవ్ ఔట్ చేసింది. ఇక వరల్ కప్ ఫైనల్లో విఫలమైన కెప్టెన్ సోఫీ డెవినె(2) మళ్లీ నిరాశపరుస్తూ రనౌట్ అయింది. 79 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయిన కివీస్ను బ్రూక్ హల్లిడే(39), మ్యాడీ గ్రీన్(31)లు గట్టెక్కించే ప్రయత్నం చేశారు. కానీ, సైమా బౌలింగ్లో మంధాన విసిరిన త్రోకు గ్రీన్ రనౌట్ కాగా.. నాలుగో బంతికి హల్లిడే క్యాచ్ ఇచ్చి డగౌట్ చేరింది. అంతే.. కివీస్ ఓటమి ఖాయమైంది. ఆఖర్లో అమేలియా కేర్(25 నాటౌట్) కాసేపు ప్రతిఘటించినా రాధా యాదవ్ భారత్కు విజయాన్ని కట్టబెట్టింది. బ్యాటుతో, బంతితో రాణించిన దీప్తి శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది. ఇరుజట్ల మధ్య రెండో వన్డే అక్టోబర్ 27న ఇదే స్టేడియంలో జరుగనుంది.



## చరిత్ర సృష్టించిన వాషింగ్టన్ సుందర్..!



టీమిండియా స్పిన్ ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ చరిత్ర సృష్టించాడు. న్యూజిలాండ్తో పుణె వేదికగా గురువారం ప్రారంభమైన రెండో టెస్ట్లో వాషింగ్టన్ సుందర్(7/59) ఏడు వికెట్లతో దుమ్ము రేపాడు. అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. తొలి టెస్ట్ పరాజయం అనంతరం అనూహ్యంగా జట్టులోకి వచ్చిన సుందర్.. టీమ్మేనేజ్మెంట్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. 45 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టెస్ట్ ఫార్మాట్లోకి రీఎంట్రీ ఇచ్చిన సుందర్.. కెరీర్లో తొలిసారి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. పుణెలోని ఎంసీఏ స్టేడియంలో ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి భారత బౌలర్గా చరిత్రకెక్కాడు. ఓవరాల్గా రెండో బౌలర్గా నిలిచాడు. సుందర్ కంటే ముందు ఆస్ట్రేలియా బౌలర్ స్టీఫెన్ ఓ కీఫ్.. ఈ మైదానంలో ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ మైదానంలో సుందర్దే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన కావడం విశేషం. టెస్ట్లో న్యూజిలాండ్పై 7 ప్లస్ వికెట్లు తీసిన నాలుగో భారత బౌలర్గానూ సుందర్ రికార్డ్ సాధించాడు. సుందర్ కంటే ముందు వెంకట రాఘవన్- 8/72(1965), ఎరపల్లి ప్రసన్న-8/76(1975), రవిచంద్రన్ అశ్విన్-7/59(2017) న్యూజిలాండ్పై 7 ప్లస్ వికెట్ల ఘనతను అందుకున్నారు. వాషింగ్టన్ సుందర్తోపాటు అశ్విన్(3/64) మూడు వికెట్లతో సత్తా చాటడంతో న్యూజి లాండ్ తొలి ఇన్నింగ్స్లో 259 పరుగులకు ఆలౌటైంది. డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌లతో 65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిచెల్ సాంట్నర్ (51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 33) పర్వాలేదనిపించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ .. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 11 ఓవర్లలో వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(0) డకౌటవ్వగా.. యశస్వి జైస్వాల్(6 బ్యాటింగ్), శుభ్మన్ గిల్(10 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టీమ్ సౌథీ ఓ వికెట్ తీసాడు. భారత్ ఇంకా 243 పరుగుల వెనుకంజలో ఉంది.

## 'ఇక సెలవు'.. 16 ఏండ్ల కెరీర్‌కు మాజీ కెప్టెన్ వీడ్కోలు



భారత మహిళా హాకీ జట్టు మాజీ కెప్టెన్ రాణీ రాంపాల్ వీడ్కోలు పలికింది. సుదీర్ఘ కెరీర్కు ముగింపు పలుకుతున్నట్టు గురువారం రాంపాల్ వెల్లడించింది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఆమె తన 16 ఏండ్ల కెరీర్కు గుడ్ బై చెప్పేసింది. ఫార్వర్డ్ ప్లేయర్ అయిన రాణి సారథిగా భారత హాకీకి వన్నె తెచ్చింది. ఆమె ఏకంగా 254 అంతర్జాతీయ మ్యాచ్లు ఆడింది 'భారత జట్టుతో నా ప్రయాణం ఎంతో చిరస్మరణీయం. ఇన్ని ఏండ్లు దేశం తరపున ఆడుతానని నేను అస్సలు ఊహించలేదు. బాల్యంలో చాలా పేదరికం అనుభవించాను. అయినా సరే టీమిండియాకు ఆడాలనే కసితో అన్ని అడ్డంకులు దాటి నా కలను నిజం చేసుకున్నా' అని రాణి మీడియా సమావేశంలో చెప్పింది. హరియాణాకు చెందిన రాణి రాంపాల్ 15 ఏండ్ల వయసులోనే జాతీయ జట్టుకు ఎంపికైంది. ఫార్వర్డ్ ప్లేయర్గా తన ముద్ర వేసిన ఆమె అనతికాలంలోనే కెప్టెన్గా బాధ్యతలు చేపట్టింది. రాణి సారథ్యంలో భారత మహిళల జట్టు అద్భుత విజయాలు సాధించింది. ఆమె కెప్టెన్సీలో భారత మహిళల జట్టు 2014 ఆసియా క్రీడల్లో కాంస్యం.. 2018 ఆసియా గేమ్స్లో రజతం కొల్లగొట్టింది. అంతేకాదు2021 టోక్యో ఒలింపిక్స్లో 4వ స్థానంలో నిలిచింది. తన 16 ఏండ్ల కెరీర్లో రాణి 205 గోల్స్ కొట్టింది.

### ఖేల్‌రత్న అవార్డు

భారత హాకీకి విశేష సేవలు అందించిన ఆమెకు ప్రభుత్వం 2020లో ప్రతిష్ఠాత్మక 'మేజర్ ధాన్‌చంద్ ఖేల్‌రత్న' అవార్డుతో గౌరవించింది. అదే ఏడాది రాణి దేశపు నాలుగో అత్యున్నత పురస్కారమైన 'పద్మశ్రీ'ని కూడా అందుకుంది. రిటైర్మెంట్ అనంతరం రాణి కోచ్గా అవతారం ఎత్తనుంది. భారత్ దేశంలో నలుమూలల నుంచి హాకీని కెరీర్గా ఎంచుకొనే అమ్మాయిలకు ఆమె తన అనుభవాలు చెబుతూ.. వాళ్ల కెరీర్కు ఓ దారి చూపనుంది.

## భారత టెస్టు చరిత్రలో తొలిసారి... ఆల్‌టైమ్ రికార్డు!




పుణె వేదికగా భారత్తో జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ 79.1 ఓవర్లలో 259 పరుగులకు ఆలౌటైంది. డెవాన్ కాన్వే (76; 141 బంతుల్లో, 11 ఫోర్లు), రచిన్ రవీంద్ర (65; 105 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకాలు సాధించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ ఏడు వికెట్లతో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ మూడు వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్ను అశ్విన్ ఆదిలోనే దెబ్బకొట్టాడు. కెప్టెన్ టామ్ లాథమ్ (15) వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కాసేపటికే విల్ యంగ్ (18)ను కూడా యాష్ ఔట్ చేశాడు. అయితే ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రచిన్తో కలిసి కాన్వే ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. కానీ అశ్విన్ మరోసారి విజృంభించి టాప్ ఆర్డర్ను పెవిలియన్కు చేర్చాడు. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ వికెట్ల వేటను ప్రారంభించాడు. మిగిలిన అన్ని వికెట్లను తన ఖాతాలోనే వేసుకుని కెరీర్లో ఉత్తమ గణాంకాలు అందుకున్నాడు. సుందర్ సాధించిన ఏడు వికెట్లలో అయిదు బౌల్ చేయడంతోనే సాధించాడు. బంతిని గింగరాలు తిప్పుతూ న్యూజిలాండ్ బ్యాటర్లను బోల్తాకొట్టించాడు. అయితే ఇద్దరు కలిసి కివీస్ 10 వికెట్లు తీసిన అశ్విన్-సుందర్.. అరుదైన ఘనతలు సాధించారు. టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్లో అన్ని వికెట్లను పడగొట్టిన తొలి కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్ల భారత జోడీగా సుందర్ - అశ్విన్ రికార్డు సాధించారు. 92 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అంతకుముందు వరకు ఓ ఇన్నింగ్స్లో పది వికెట్లను కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్లే తీయలేదు. ఈ ఆల్టైమ్ రికార్డును యాష్-వాషింగ్టన్ నెలకొల్పారు. కాగా, భారత్ గడ్డపై టెస్టుల్లో తొలి రోజు మొదటి ఇన్నింగ్స్లో పది వికెట్లు స్పిన్నర్లే తీయడం ఇది ఆరోసారి. ఈ ఘనతను అంతకంటే ముందు భారత్ నాలుగు సార్లు సాధించగా, ఇంగ్లండ్ ఒక్కసారి సాధించింది. ఇదే ఏడాది ధర్మశాల వేదికగా ఇంగ్లండ్తో జరిగిన టెస్టులో భారత్ స్పిన్నర్లు తొలి రోజు పది వికెట్లు పడగొట్టాడు. అలాగే 1973లో (వర్సెస్ ఇంగ్లండ్), 1964లో (వర్సెస్ ఆస్ట్రేలియాపై), 1956లో (వర్సెస్ ఆస్ట్రేలియా) తీశారు. 1952లో భారత్‌పై ఇంగ్లండ్ స్పిన్నర్లు ఈ ఘనత సాధించారు.

## ఒక్క రోజు ముందుగానే 'పుష్ప 2'




అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్' . 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ గురువారం ప్రెస్మీట్ నిర్వహించారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతో పాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ (డిసెంబర్ 6) కంటే ఒక రోజు ముందే (డిసెంబర్ 5) దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ - అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు.


## నవీన్‌చంద్ర ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్..



అందాల రాక్షసి సినిమాతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్‌చంద్ర. ఓ వైపు క్యారెక్టర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు లీడ్ రోల్స్‌లో నటిస్తున్నాడు. నవీన్‌చంద్ర ప్రధాన పాత్రలో నటిస్తోన్న ప్రాజెక్ట్ లెవన్. లోకేశ్ అజిల్స్ దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా వస్తోంది. శశాంక్ మరో లీడ్ రోల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్.. వరుస హత్యలు చేస్తున్న హంతకుడిని పట్టుకునే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు చెబుతోంది. హంతకుడిని పట్టుకునే పోలీసా ఫీసర్ పాత్రలో నవీన్ చంద్ర కనిపించబోతున్నట్టు టీజర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. తాజాగా లెవన్ వర్కింగ్ స్టిల్స్ షేర్ చేశారు మేకర్స్. సినిమా శశాంక్, నవీన్ చంద్ర రోల్స్ చాలా సీరియస్‌గా ఉండబోతున్నట్టు స్టిల్స్ ద్వారా తెలుస్తోంది. అభిరామి, నవీన్ చంద్ర, శశాంక్ అండ్ టీంకు సంబంధించిన వర్కింగ్ స్టిల్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. వరుస హత్యల వెనక ఎవరున్నా రనేది సస్పెన్స్‌లో పెడుతూ.. హత్యలను ఛేధించే క్రమంలో సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు టీజర్ చెబుతోంది. లెవన్ చిత్రంలో రెయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, రవి వర్మ, కిరీటి దామరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ నవంబర్‌లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## తనతో నన్నెలా పోలుస్తారు..?

బాలీవుడ్ నటి కృతిసనన్ నటించిన సరికొత్త చిత్రం 'దో పత్తి'. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్‌లా అక్టోబర్ 25న ఇది విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే కృతిసనన్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరి నుపూర్ గురించి మాట్లాడారు. బంధువులు తమని ఒకేలా చూడరని అన్నారు. అందుకు తాను ఎన్నోసార్లు బాధపడ్డానని చెప్పారు. వారి ప్రవర్తన వల్ల చాలాసార్లు కోపం కూడా వచ్చిందన్నారు. ''నుపూర్, నేను ఎంతో సరదాగా ఉంటాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటాం. తను కూడా ఇటీవల నటిగా తెరంగేట్రం చేసింది. విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది. మేమిద్దరం ఒకే రంగంలో ఉండటం వల్ల బంధువులు మాత్రం మమ్మల్ని పోల్చి చూస్తుంటారు. నాతో ఒకరకంగా తనతో మరోలా ప్రవర్తిస్తుంటారు. వారి ప్రవర్తన చూసి నేను చాలాసార్లు కోపం తెచ్చుకున్నా. మా ఇద్దరినీ పోల్చి చూడాల్సిన అవసరం ఏముంది? తను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎన్నో రోజులు కాలేదు. నేను పరిశ్రమలోకి వచ్చినప్పుడు తను చాలా చిన్నది. నేను ఇక్కడి వచ్చి దాదాపు పదేళ్లు అవుతోంది. అలాంటప్పుడు మమ్మల్ని ఎలా పోలుస్తారు?'' అని కృతిసనన్ ప్రశ్నించారు. నుపూర్ చాలా స్ట్రాంగ్ పర్సన్ అని అన్నారు. ఇలాంటివాటిని ఆమె పెద్దగా పట్టించుకోదని చెప్పారు.



## రష్మిక మందన్నాకు సెక్యూరిటీ పెంపు..



కన్నడ సోయగం రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. కాగా ఈ భామకు సెక్యూరిటీ పెంచారన్న వార్త ఒకటి ఇప్పుడు అటు బీటౌన్, ఇటు టాలీవుడ్లో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ రష్మిక మందన్నాకు సెక్యూరిటీ పెంచడమేంటనుకుంటున్నారా..? దీనిక్కారణం సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తుండటమే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపు మెసేజ్‌తో అప్రమత్తమైన ముంబై పోలీసులు సల్మాన్ ఖాన్ ఇంటిదగ్గర భద్రతను పటిష్టం చేశారని తెలిసిందే. ఖాన్ సెక్యూరిటీ టీం, పోలీసుల బృందం భద్రతా చర్యలను పర్యవేక్షిస్తుంది. కాగా సెక్యూరిటీ మధ్యే సల్మాన్ ఖాన్ షూటింగ్సుకు హాజరవుతున్నాడు. సల్లూ భాయ్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి. ఏఆర్ మురుగదాస్ డైరెక్ట్ చేస్తున్న సికిందర్. రష్మిక మందన్నా ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్మికకు కూడా భద్రతను పెంచారట.. సికిందర్ సెట్స్లో అదనపు భద్రతా బలగాలను ఏర్పాటు చేసినట్లు బీటౌన్ సర్కిల్ సమాచారం. సల్మాన్ ఖాన్, రష్మిక మందన్నా కాంబినేషన్లో వస్తోన్న తొలి సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆ బ్యాంక్‌లోన్ తీర్చాలని ఇండస్ట్రీకి వచ్చా

భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్తో పాటు టాలీవుడ్లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో ఇండస్ట్రీకి రావడానికి గల కారణాన్ని తాజాగా వివరించారు. హీరో కావాలనే ఉద్దేశంతో ఇండస్ట్రీలోకి రాలేదని.. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. ''చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా'' అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత సూర్య వరుస అవకాశాలు అందుకొని స్టార్గా ఎదిగారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా' విడుదలకు సిద్ధంగా ఉంది. శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం గురించి సూర్య మాట్లాడుతూ.. ''కంగువా' స్క్రిప్టును డైరెక్టర్ శివ చెప్పినప్పుడే నేను కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నా అని అనిపించింది. లార్జర్ దేన్ లైఫ్ 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి 2898 ఏడీ'లాంటి సినిమాలు ఇప్పటికే చూశాం. ఆ విషయంలో కోలీవుడ్లో 'కంగువా'తో మేం తొలి అడుగేశాం అనుకుంటున్నా. తమిళ్లో ఇప్పటివరకూ ఇలాంటి సినిమా రాలేదు'' అని తెలిపారు.



Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952**.